# ఆదిలాబాద్-మంచిర్యాల

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం 17 నవంబర్ 2024 , పేజీలు 07


### సర్వేలో భాగంగా నమూనాలో
## పొందుపరిచిన ప్రతి అంశాన్ని పూరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్16,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే



ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాల సేకరణ కొరకు నిర్దేశించిన నమూనాలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పూరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలో గల 3, 9, 15 వార్డులలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియ మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా



ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్ లోని అన్ని కుటుంబ సభ్యుల వివరాలను పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే కొరకు ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలోని ప్రతి అంశానికి సంబంధించి వివరాలు సేకరించాలని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో భాగంగా పూర్తి స్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు సేకరించాలని తెలిపారు. సర్వే నిర్వహించే ప్రాంతంలో ముందు రోజు సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులను వినియోగించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని తెలిపారు. మ్యాథ్స్ బోధించే ఉపాధ్యాయులు లేరని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి,మండల విద్యాధికారి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యారంగం విషయంలో
## బెల్లంపల్లికి తీవ్రమైన అన్యాయం

**- ఈ దఫాలోనైనా బెల్లంపల్లికి మెడికల్ కాలేజ్ వచ్చేనా?**

**- బెల్లంపల్లి ప్రజల చిరకాల కోరిక తీరేనా? - ఎంసిపిఐ(యు)పార్టీ సబ్బని రాజేంద్రప్రసాద్,పసులేటి వెంకటేష్**

**బెల్లంపల్లి, నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని100 ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా పాల్గొన్న బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి ఎంసిపిఐ(యు )పార్టీ జిల్లా కార్యదర్శి, ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, పార్టీ సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఈనెల జాతీయ వైద్య కమిషన్ 2024-25గాను దేశవ్యాప్తంగా 72 మెడికల్ కాలేజీలను విడుదల చేసిందని తెలంగాణకు 8 కాలేజీలు మంజూరయ్యాయని, ఈ కాలేజీలలోనైనా బెల్లంపల్లి పేరును ప్రస్తావించి బెల్లంపల్లికి జరిగిన అన్యాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోటి చర్చించి బెల్లంపల్లిలోనే మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పాలకులు



మారిన ప్రభుత్వాలు మారిన, రాజుల మారిన రాజ్యాలు మారిన బెల్లంపల్లి అభివృద్ధికి నోచుకోవడం లేదని, విద్యారంగ వ్యవస్థలో పూర్తిగా వెనుకబడిందని, బెల్లంపల్లికి ఒక ఘనమైన చరిత్ర ఉందని అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి టిడిపి ప్రభుత్వం బెల్లంపల్లి మెడికల్ కళాశాలకు అనువైన ప్రాంతమని భావించి 1998లోనే మెడికల్ కళాశాల మంజూరు చేసిందని,కొంతమంది ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం,అధికారుల అలసత్వం వల్ల అర్ధాంతరంగా మధ్యలోనే ఆగిపోయిందని, ఎంసిపిఐ(యు)పార్టీ,అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఎఐఎఫ్డిఎస్) , ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు,పోరాటాలు, మిగితా...2లో

### విద్యుత్తు వైరు తగిలి
## ఐచర్ వ్యాన్ దగ్ధం

**జన్నారం, నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కామన్ పల్లి సమీపంలో గల కదం ప్రధాన కాలువ పైన ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగిలి ఐచర్ వ్యాను గడ్డితో సహా శనివారం మధ్యాహ్నం దగ్ధమైంది. క్షణాల్లోనే మంటలు చెలరేగడంతో దగ్గరికి రావడానికి ఎవరు సాహసించలేకపోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. అప్పటికే గడ్డితో సహా ఐచర్ వ్యాను పూర్తిగా కాలిపోయింది. ఈ వ్యాను జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన దుర్గం రవి దని పలువురు తెలిపారు.




### గ్రూప్-3 పరీక్షలకు
## ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 17, 18వ తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. 17న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని, ఆ మరుసటి రోజైన 18వ తేదీన ఉదయం సెషన్‌లో పరీక్ష ఉంటుందని వివరించారు. జిల్లాలో మొత్తం 8124 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా మొత్తం 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశాయని అన్నారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా కేంద్రాలలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించామని, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు అనుక్షణం నిశిత పర్యవేక్షణ జరుపుతామని, సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. బయో మెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. టీజీఎస్ ఆర్టీసీ ద్వారా ఆయా రూట్లలో పరీక్ష సమయానికి చేరుకునే విధంగా బస్సులను నడపడం జరుగుతుందని తెలిపారు. ఉదయం పరీక్షకు సంబంధించి 9.30 గంటల వరకే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని, అనంతరం గేట్లు మూసివేస్తారని, మధ్యాహ్నం పరీక్షకు సంబంధించి 2.30 తరువాత ఎవరినీ లోనికి అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని, ఈ మేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆదేశించామన్నారు. పరీక్షా సమయం ప్రారంభం నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుండి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు కూడా బయటకు వెళ్లకూడదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు.



సూర్య

ఆదివారం 17 నవంబర్ 2024


### గ్రూప్-3 పరీక్ష కొరకు

# అన్ని ఏర్పాట్లతో సిద్ధం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,నవంబర్16, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 17, 18 తేదీలలో జరుగనున్న గ్రూప్ -3 పరీక్ష కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్మాణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 15 వేల 38 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు నోడల్ అధికారి,పోలీస్ నోడల్ అధికారి, రీజియన్ కోఆర్డినేటర్లను నియమించడం జరిగిందని,ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, శాఖ అధికారులు, ఐడెంటిటీ, బయోమెట్రిక్ వెరిఫికేషన్,రూట్,జాయింట్ రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది,పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని, త్రాగునీరు, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8:30 గంటలు, మధ్యాహ్నం 2 గంటల లోపు పరీక్ష కేంద్రానికి రావాలని, ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు, పాస్ పోర్టు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ఒరిజినల్ ఫోటో ఐడెంటిటీ కార్డు), నలుపు, నీలం బాల్ పెన్నులు తెచ్చుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, పేజర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్, ఎనలాగ్/డిజిటల్ గడియారాలు, బ్లూటూత్లు లోపలికి అనుమతించబడవని తెలిపారు. హాల్ టికెట్, వెరిఫికేషన్ కొరకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్ష ఓ.ఎం.ఆర్.విధానం ద్వారా జరుగుతుందని,అభ్యర్థులు హాల్ టికెట్ ప్రకారం వారికి కేటాయించిన గదులలోకి సమయానికి వెళ్లాలని తెలిపారు. ఈ నెల 17న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్-2, 18వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్- 3 పరీక్షలు ఉంటాయని, ప్రతి పేపర్ 150 ప్రశ్నలు కలిగి 150 మార్కులకు ఉంటుందని తెలిపారు. ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12:30 గంటలు, మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గంటల వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం గదిలోనే ఉండాలని, పరీక్ష రాసిన అనంతరం ఓ.ఎం. ఆర్. షీట్లను ఆయా ఇన్విజిలేటర్లకు అందించి పరీక్ష ప్రశ్నాపత్రమును తీసుకువెళ్లవచ్చని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.



### విద్యారంగం విషయంలో

# బెల్లంపల్లికి తీవ్రమైన అన్యాయం

**మొదటి పేజీ తరువాయి...**

నిరాహార దీక్షలు, బజార్ బందులతో పాటు ఆమరణ నిరాహార దీక్షలు కూడా చేశామని, ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకెళ్లామని, దాదాపు 62 కోట్ల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన పనులు 75 శాతం పూర్తయిన మధ్యలోనే అర్ధాంతరంగా ఆపడంతో ప్రజా ధనమంతా బూడిదలో పోసిన పన్నీరు అయిందని, మెడికల్ కాలేజ్ బూత్ బంగ్లా గా మారిందని, గత బిఆర్ఎస్ హయాంలో కూడా జాతీయ వైద్య కమిషన్ తెలంగాణకు ఏడు కాలేజీలు మంజూరు చేసిందని బెల్లంపల్లికి మొదటి ప్రాధాన్యత ఇస్తారని ఇక్కడి ప్రజలంతా ఆశపడ్డారని ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల బెల్లంపల్లికి అన్యాయం జరిగిందని, అదేవిధంగా బెల్లంపల్లి పట్టణంలో 1993లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభమైందని,గత ప్రభుత్వాలు, ఇప్పుడున్న ప్రభుత్వం ఇంజనీరింగ్ కాలేజ్ గా అప్గ్రేడ్ చేస్తామని చెప్పారని,కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది కాలేజీలను ఇంజనీరింగ్ కాలేజీలుగా అప్గ్రేడ్ చేసిందని,బెల్లంపల్లిని మాత్రం చిన్న చూపు చూచిందని ఈ విషయంపై కూడా ఎమ్మెల్యే స్పందించాలని, జాతీయ వైద్య కమిషన్ మంజూరు చేసిన 8 మెడికల్ కళాశాలలో బెల్లంపల్లి పేరు వచ్చేలా ప్రస్తావన తేవాలని, ఎందుకంటే బెల్లంపల్లిలోడ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం వల్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో లోని ఎస్సీ,ఎస్టీలతో ఇతర నియోజకవర్గాలైన ఆసిఫాబాద్ కాగజ్నగర్,చెన్నూరు,మంచిర్యాల,బెల్లంపల్లి నియోజకవర్గాలతో పాటు తదితర నియోజకవర్గంలో నివసించే పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించడానికి అనుకూలంగా ఉంటుందని, నేషనల్ హైవే తో పాటు, రైల్వే సౌకర్యం రైల్వే స్టేషన్ సౌకర్యం కూడా ఉందని ప్రయాణాలకు కూడా అనుకూలంగా ఉంటుందని మరియు ఇక్కడ పడకల సింగరేణి ఏరియా ఆసుపత్రి, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో ఉండడంతోపాటు, ఇతర నిర్మాణాల కోసం అనేక వందలాది ఎకరాల ప్రభుత్వ,సింగరేణి స్థలాలు ఖాళీగా ఉన్నాయని, అందులోనూ బెల్లంపల్లిలో మెడికల్ కళాశాల నిర్మాణం జరిగి ఉండటం వలన ప్రభుత్వంపై అదనంగా భారం పడదని, అన్నింటికి అనుకూల, అనువైన ప్రాంతం బెల్లంపల్లి అని,బెల్లంపల్లి ప్రజల చిరకాల కోరిక అయినా అర్ధాంతరంగా మధ్యలోనే ఆగిపోయిన మెడికల్ కాలేజ్ ను బెల్లంపల్లిలోని ఏర్పాటు చేయాలని, బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఇంజనీరింగ్ కళాశాలగా మార్చాలని ఎంసిపిఐ(యు) పార్టీ మరియు బెల్లంపల్లి ప్రజల తరపున ఎమ్మెల్యే ను కోరుతున్నామని నేను ఈడల దశల వారి కార్యక్రమాలు చేపడతామని తెలియజేస్తున్నామని అన్నారు.

### మహిళల సాధికారతయే

# లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి

### - ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్

**ఉట్నూర్,16నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

మహిళలు అన్నిరంగాల్లో రాణించేలా రాష్ట్ర ప్రభుత్వం మహిళ స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి మహిళల ప్రగతికి బాటలు వేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మబొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ మహిళల సాధికారీతయే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. పాఠశాలలను అన్ని రకాల అభివృద్ధి పరిచేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా మహిళ స్వయం సహాయక సంఘాలకు బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. త్వరలో రాష్ట్రంలో సోలార్ వాటర్ ప్లాంట్ల పనులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించనున్నట్లు తెలిపారు.మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు.పేదింటి కుటుంబాలను కళ్యాణ లక్ష్మి పథకం ఆర్థికంగా ఎంతో భరోసాను కల్పిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను సకాలంలో బ్యాంకులో జమ చేసి,ఆ డబ్బులను అభివృద్ధి పనులకు వాడాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను

# సాఫీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి అధికారులు, రైస్ మిల్లర్లతో కలెక్టర్ వేరువేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. సంబంధిత ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి



ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రిపోర్టులను వెంట వెంటనే తమకు అందజేయాలని ఆదేశించారు. ప్రతి రైతు ప్యాడి క్లీనర్ల ద్వారా తమ ధాన్యాన్ని శుభ్రం చేసి అమ్మే విధంగా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి వరి కొనుగోలు కేంద్రంలో సరిపడినన్ని గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనింగ్, తూకపు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.అనంతరం రైస్ మిల్లర్లతో మాట్లాడుతూ ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని ఆదేశించారు. ప్రతి రైస్ మిల్లరు ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. తరుగు పేరుతో రైతుల నుంచి అధిక ధాన్యాన్ని సేకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో డిఎస్ఓ కిరణ్ కుమార్, డీఎం వేణుగోపాల్, డీసీఓ రాజమల్లు, రైస్ మిల్లర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు నగేరా పెందుర్ వంశీయుల పెద్ద దేవుడు సమావేశం

**సిరికొండ నవంబర్ 16 సూర్య మేజర్ న్యూస్**

నేడు నగేరా పెందుర్ వంశీయుల పెద్ద దేవుడు సమావేశం సిరికొండ మండలలోని కోసు పటేల్ గూడలో నగేరా పెందుర్ వంశీయుల సమావేశం నిర్వహించినట్లు పెందుర్ అనంద్ రావ్ (కటోడా) పెందుర్ బందు (కటోడా) పెందుర్ సూర్యబాన్ (పటేల్) పెందుర్ జంగు (కటోడా) పెందుర్ ఫిసట్ రావ్ (మొఖస్సి) పెందుర్ భీంరావ్ (కుట్మాల్) పెందుర్ గంగారాం (ప్రధాన్) అధ్వర్యంలో ఆదివారం నిర్వహించినట్లు తెలిపారు ఈ సమావేశంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నుంచి మహారాష్ట్ర వివిధ మండల నుంచి గ్రామ



నుంచి నగేరా పెందుర్ వంశీయుల పెద్ద దేవుడు సమావేశం లో పెద్ద ఎత్తున హాజరు కావాలని పేర్కొన్నారు.

రైతులు కొనుగోలు కేంద్రాలను

## సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ముధోల్, నవంబర్ 16,సూర్య మేజర్ న్యూస్**

వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. ముధోల్ లోని వరి కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు



తీసుకువచ్చే వరి ధాన్యం 17 తేమ శాతాన్ని కలిగి ఉండాలని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని అమ్మాలని అన్నారు. అనంతరం వరి ధాన్యం తేమ ను కలెక్టర్ పరిశీలించారు. ఈమె వెంట డిఎస్వో కిరణ్ కుమార్, తహసిల్దార్ శ్రీకాంత్, డిఏవో అంజి ప్రసాద్,ఏవో రచన,ఏఈవోసందేశ్ ,పీఏసిఎస్ సీఈ వో సాయరెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

## ఢిల్లీలో చిల్ మనిపించిన డైరెక్టర్ కాత్లే శ్రీధర్ జట్టు

**ఇచ్చోడ, నంబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని దుబార్ పేట్ గ్రామానికి చెందిన ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసీ కళాకారుడు కాత్లే శ్రీధర్ బృందనికి స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి కార్యక్రమానికి ఢిల్లీ నుండి ఆహ్వానం రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసీ కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ



దేశ రాజధాని ఢిల్లీ పార్లమెంట్ హౌస్‌లో ఆదివాసీ గౌరవ దివాసుగా ప్రకటించిన క్రాంతి కార్ భగవాన్ బిర్సా ముండా జయంతిలో పాల్గొనడం జరిగిందని ఈ కార్యక్రమంలో దేశ రాష్ట్ర పతి ద్రౌపతి మూర్ము ముఖ్య అతిథిగా సారథ్యం వహించగా ఉపరాష్ట్రతి మరియు పార్లమెంట్ స్పీకర్ పాల్గొని భగవాన్ బిర్సా ముండాకి ఘన నివాళ్ళు అర్పించాడం జరిగిందని తెలిపారు. రాష్ట్రపతి మూర్మూ కార్యక్రమనంతరం ప్రతి ఒక్క కళాకారులను కలుస్తూ వారితో కలిసి నృత్యం చేయడం కళాకారులను ప్రోత్సహించడం జరిగిందని ,కార్యక్రమంలో భాగంగా దేశ నలుమూలలనుండి ఆదివాసీ కళాకారులు వచ్చి తమతమ కళా ప్రదర్శణలు చేయగా డైరెక్టర్ కాత్లే శ్రీధర్ జట్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి అన్నారు, మరియు నాకు ఈ కార్యక్రమానికి రావడం మతో రాష్ట్రపతితో కలిసి ఫోటోలు దిగడం నృత్యం చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన మినిస్ట్రీ ఆఫ్ కల్చరల్ వారికి మరియు నాకు అంతర్గతంగా బహిర్గతంగా సాహకరించిన ప్రతిఒక్కరికీ నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసీ కళాకారుడు కాత్లే శ్రీధర్ కార్యదర్శి కాత్లే ఆనంద్ సభ్యులు చిట్టిబాబు శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.



కోల్ ఇండియాలో సత్తా చాటిన

## సింగరేణి కార్మికులకు ఘన సన్మానం

**మందమర్రి, నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్.**

కోల్‌ఇండియా పోటీలు సెప్టెంబర్ నెలలో ఒడిశాలోని సంబల్ పూర్ లో నిర్వహించిన బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో తలపడి సింగరేణి సత్తా చాటి, విజయం సాధించిన కార్మికులను ఘనంగా సన్మానించారు. శనివారం జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ హాజరై కోల్ ఇండియాలో గెలుపొందిన సింగరేణి కార్మికులను ఘనంగా సన్మానించారు. కోల్‌ఇండియా బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ లో మందమర్రికి చెందిన వెంకటేశ్వర్లు (ఏరియా వర్క్ షాప్ ఎలక్ట్రికల్ ఫోర్ మెన్), గోల్డ్ మెడల్ సాధించారు, భాగ్యశ్రీ (జూనియర్ అసిస్టెంట్) కాసిపేట-2 బ్రోంజ్ మెడల్, మనోహర్ (జనరల్ మజ్దూర్, కాసిపేట-1) బ్రాంజ్ మెడల్ సాధించారు, అదేవిధంగా ఆర్ జీ-1, ఆర్జీ-2 లో కంపెనీ లెవెల్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో మందమర్రి, బెల్లంపల్లి టీంలు విజేతలుగా నిలిచారు. అదేవిధంగా కొత్తగూడెంలో జరిగిన కంపెనీ లెవెల్ కల్చరల్ ప్రోగ్రాంలో మందమర్రికి చెందిన ఆర్కెస్ట్రా టీం విజేతగా నిలిచి కోలిండియాకి ఎంపికైన వారిని జిఎం జి దేవేందర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదే ఒరవడితో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి భవిష్యత్తులో అనేక పతకాలు, మంచి విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి సంఘటనలో గాయాలైన వ్యక్తి మృతి

**తిర్యాని నవంబర్ 16 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండల కేంద్రంలో నిన్న సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలైన కోర్వేత తిరుమల రావు(42) అనే వ్యక్తి తిర్యానీ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు మృతి చెందాడు. తిర్యానీ ఎస్ఐ మాధవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.తిర్యాణి పోలీస్ స్టేషన్ పరిదిలో మొర్రిగూడలో నివాసం వుండే తిరుమల రావు వ్యవసాయం, చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడని మండల కేంద్రంలో శుక్రవారం జరిగే సంతకు వెళ్ళొస్తా అని చెప్పి ఇంటి నుండి బయలుదేరిన తిరుమలరావు నిన్న రాత్రి 8:30 నిమిషాల సమయంలో మండల కేంద్రంలో పాత సమ్మక్క గద్దల వద్ద ద్విచక్ర వాహనంతో చెట్టును డి కొనడంతో తీవ్ర గాయాలయాన్ని అది గమనించిన చుట్టుపక్కల వాళ్ళు 108 వాహనంలో హుటాహుటిన తిర్యాని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని మృతునికి భార్య సీతబాయి తో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారని మృతుని భార్య కార్వేత సీత భాయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తీగల మాధవ్ గౌడ్ తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ కలిగి ఉండాలని హెల్మెట్ తో పాటు వాహనానికి సంబంధించిన పూర్తి కాగితాలను తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు.



ముమ్మరంగా కొనసాగుతున్న

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**భైంసా రూరల్,నవంబర్ 16,సూర్య మేజర్ న్యూస్**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు,ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ సూచనల మేరకు భైంసా మండలంలోని హంపోలి(కే), బొరిగాం గ్రామాల్లో బిజెపి ప్రాథమిక సభ్యత్వాలు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర



సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంగాప్రసాద్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ బండారి అశోక్, బూత్ అధ్యక్షుడు గణేష్,హన్మంత్ రావు,తదితరులు ఉన్నారు.

## వృద్ధాశ్రమానికి ప్రతినెల సీఎండి ద్వారా 20,000

**తలమడుగు నవంబర్ 16 సూర్య మేజర్ న్యూస్:**

సిఎండి ద్వారా వృద్ధాశ్రమానికి మా వంతుగా చేయూతగా నిలబడడం చాలా సంతోషంగా ఉందని జిల్లా విద్యుత్ అధికారి చౌహాన్ అన్నారు. తలమడుగు మండలంలోని సాయి లింగీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు చేయూతగా విద్యుత్ సంస్థ సీఎండి ఆదేశాల మేరకు నిర్దేశించిన రూ.20000 చెక్కును వృద్ధాశ్రమం



చైర్మన్ అశోక్ కి శనివారం రోజు విద్యుత్ డిపార్ట్మెంట్ వాళ్లు అందజేసి ఉదాహరణ చారుకున్నారు ఈనెలనే కాదు ప్రతి నెల సీఎండి ఆదేశాల మేరకు విద్యుత్ అధికారుల సహకారం ద్వారా 20వేల రూపాయలు ఆశ్రమ అకౌంట్లో వేస్తామని తెలపడం జరిగింది. ఆశ్రమానికి విద్యుత్ అధికారులు చేయూతగా నిలిచి వృద్ధులకు తోడుగా ఉన్నందుకు విద్యుత్ శాఖకు ఆశ్రమ చైర్మన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం చైర్మన్ అశోక్, అధికారులు డిఈ ఆపరేషన్ హరి కృష్ణ, డిఈ ఎమ్మార్టి ప్రభాకర్, ఏడిఈ శ్రవణ్ కుమార్, ఏఈ రూరల్ సతీష్ కుమార్, ఎస్ఏఓ శ్రీనివాస్, ఏవో రెవెన్యూ దిగంబర్ సహాని,సీనియర్ అసిస్టెంట్ కిరణ్ నాయక్, సబ్ ఇంజనీర్ సుదీర్ తదితరులు ఉన్నారు.

## కవ్వాల్ అడవుల్లో పర్యటించిన కరీంనగర్ విద్యార్థులు

**జన్నారం, నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

కవ్వాల్ టైగర్ జోన్ లో శనివారం కరీంనగర్ కు చెందిన ఐ వి వై ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు పర్యటించారు. గోండు గూడ గేట్ నెంబర్ వన్ నుంచి సఫారీలో మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి అందులో సంచరిస్తున్న రకరకాల జంతువులను తమ వెంట తెచ్చుకున్న కేంద్రాల్లో బంధించారు. అదేవిధంగా అడవి అందాలను తిలకించారు. వారి వెంట జన్నారం ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మా రావు, జన్నారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతి, చింతగూడ సెక్షన్ ఆఫీసర్ మధుకర్, గొండు గూడా, పైడిపల్లి బీట్ ఆఫీసర్లు లాల్ బాయి, తన్వీర్ పా, బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.



సూర్య

ఆదివారం 17 నవంబర్ 2024

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

గ్రూప్-3 పరీక్షలు,సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో ఈ నెల 18న (సోమవారం)



నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అధికారులు, సిబ్బంది గ్రూప్-3 పరీక్షల నిర్వహణ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విధులలో ఉన్నందున అధికారులెవరు అందుబాటులో ఉండరని తెలిపారు. కావున జిల్లా ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ఈ సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటన తెలిపారు.

### కొలామి వికీపీడియా శిక్షణ శిబిరాన్ని విజయవంతం చెయ్యాలి

**ఉట్నూరు,16నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూరు మండల కేంద్రంలో బోలిచేతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికీపీడియా స్వేచ్ఛ విజ్ఞాన



సర్వస్వము కొలామీ వికీపీడియా శిక్షణ శిబిరాన్ని ఈ నెల 19 న నిర్వహిస్తున్నామని బోలి చేతో ఫౌండేషన్ బోర్డు సభ్యులు ఆత్రం మోతిరామ్, సీడాం వరప్రసాద్ లు తెలిపారు. శనివారం ఉట్నూరు మండల కేంద్రంలోని ప్రెస్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉట్నూరు మండల కేంద్రంలోని గిరిజన భవనములో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు . ఈ శిక్షణ శిబిరంలో తెలంగాణ గ్రామీణ వ్యాసాలకు సంబంధించిన సమాచారాన్ని కొలామీ వికీపీడియాలో చేర్చడం జరుగుతుందని కావున యువత అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణ శిబిరాన్ని విజయవంతంచేయాలని కోరారు. ఈ సమావేశంలో కొలాం సేవా సంఘం నాయుకులు ఆత్రం దేవ్ రావ్ పాల్గొన్నారు.

### మాటేగాం గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

**భైంసా రూరల్,నవంబర్ 16,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే భైంసా మండలం మాటేగాం గ్రామంలో ముమ్మరంగా కొనసాగుతుంది.ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు,ఎన్యుమారేటర్ జాదవ్



రవి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల యొక్క వివరాలను సర్వే ఫారంలో పొందుపరిచారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.

### ఐఎన్టియుసి కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాంశెట్టి నరేందర్

**మందమర్రి నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్.**

ఐఎన్టియుటిసి అనుబంధ సంఘం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాంశెట్టి నరేందర్ మరోసారి ఎన్నికయ్యారు. ఈ మేరకు ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు జీ సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్లు శనివారం ఏరియాలోని కేకే 5 గనిలో అసిస్టెంట్ చైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న నరేందర్ను కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాంశెట్టి నరేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో యూనియన్ కేంద్ర కమిటీ బాధ్యతలు



అప్పగించారని, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అహర్నిశలు కార్మికుల సమస్యలపై పోరాడుతూ, హక్కుల సాధనకు కృషి చేస్తూ ఐఎన్టియుసి యూనియన్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తనకు మరొకసారి అవకాశం కల్పించిన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ అధ్యక్షులు సంజీవరెడ్డి, సెక్రెటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### అరెస్టు చేసిన ఏబివిపిలి నాయకులను విడుదల చేయాలి

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ డిమాండ్

**ముధోల్,నవంబర్16.సూర్యమేజర్ న్యూస్**



ట్రిపుల్ ఐటి విద్యార్థిని ఆత్మహత్య పట్ల నిరసిస్తున్న ఏబీవీపీ నాయకులను వెంటనే విడుదల చేయాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ డిమాండ్ చేశారు.విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ కేసులు పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.త్వరితగతిన విచారణ చేపట్టి విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు వెలువరించాలన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థుల ఆత్మహత్యలను నిలువరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.విద్యార్థి సంఘ నాయకులను విడుదల చేసే వరకు పోలీస్ స్టేషన్ లోనే బైఠాయించారు.ఎట్టకేలకు పోలీసులు విద్యార్థి సంఘ నాయకులను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటి డిఎస్పి రాజేష్,భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్,సిఐ మల్లేష్,బీజేపీ నాయకులు రాజేష్ బాబు, బిజెపి మండల అధ్యక్షులు కోరి పోతన్న,నాయకులు తాటి వారి రమేష్, ధర్మపురి శ్రీనివాస్, వరగంటి జీవన్తో పాటు తదితరులున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలి

**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్**

**నిర్మల్ ప్రతినిధి (భైంసా మండలం) నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం భైంసా మండలం వానల్ పాడ్ గ్రామంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని





ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ ఆదేశించారు. పంటను అమ్మేందుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యపు మద్దతు ధర, తేమశాతం వివరాలు, రైతు సహాయ కేంద్రం యొక్క నంబరు తదితర వివరాలు తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రైతులు నుంచి ఆధార్, బ్యాంక్, పట్టా పాస్ బుక్ తదితర జిరాక్స్ కాపీలను తీసుకొని త్వరితగతిన ధాన్యం అమ్మిన డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం శ్రీ రాజరాజేశ్వర రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైసుమిల్లులో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని పకడ్బందీగా భద్రపరచాలన్నారు. భైంసా మండలంలోని పెండ్ పల్లి గ్రామంలో పిఎసిఎస్ (ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘం) వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. నిర్ణీత తేమశాతం పొందగానే రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించి వెంట వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సేకరించిన ధాన్యానికి సంబంధించి రైతులకు రశీదుని ఇవ్వాలని తెలిపారు. కొనుగోలు కేంద్రానికి సంబంధించి రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### క్రీడాకారులపై ఆంక్షలు విధించడం సరికాదు

**నిర్మల్ నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

క్రీడాకారులపై అధికారులు ఆంక్షలు విధించడం సరికాదని కలాం గుణం సొసైటీ సభ్యులు అన్నారు.నిర్మల్ ఎన్టీఆర్ స్టేడియంలో క్రికెట్,



వాలీబాల్ ఇతరక్రీడలు ఆడుకునేందుకు తగిన రుసుము చెల్లించి అనుమతులు తీసుకోవాలని చెప్పడాన్ని నిరసిస్తూ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ కు వినతి పత్రంఅందించారు. కొన్ని సంవత్సరాలుగా క్రీడాకారులు ఈ మైదానాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్ర,స్థాయి క్రీడల్లో రాణించారని గుర్తు చేశారు.

### ప్రభుత్వ పాఠశాలలో

## దంత వైద్య శిబిరం




**నిర్మల్ నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

కొండాపూర్ జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో శనివారం లయన్స్ క్లబ్ నిర్మల్ ఆధ్వర్యంలో దంతవైద్య శిబిరాన్ని నిర్వహించారు. దంత వైద్యులు మాల్వే చంద్రప్రకాష్ ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షించే పలు సూచనలు సలహాలను అందజేశారు.ఈ కార్యక్రమములో లయన్స్క్లబ్ నిర్మల్ వారియర్ అధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి . విజయ భాస్కర్ , సుమిత్, సంతోష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


### గ్రూప్-3కి

## పటిష్ఠ బందోబస్తు

**- పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్**

**నిర్మల్ నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆది, సోమ వారాలలో నిర్వహించే గ్రూప్ -3 పరీక్షకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నిర్మల్ పట్టణంలో ఏర్పాటు చేసిన 24 పరీక్షా కేంద్రాల వద్ద జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు.



గ్రూప్- 3 రాత పరీక్ష కేంద్రాల వద్ద

# పటిష్టమైన బందోబస్తు

**- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**- మంచిర్యాల డీసీపీ భాస్కర్**

**మంచిర్యాల టౌన్,నవంబర్ 16,సూర్య మేజర్ న్యూస్ :**



మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం 17 న, సోమవారం 18వ తేదిన రెండు రోజులు పాటు జరిగే గ్రూప్-3 రాత పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని మంచిర్యాల డీసీపీ భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల సబ్ డివిజన్ పరిధిలో 38 సెంటర్లు, బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో 10 సెంటర్లు మొత్తం 48 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,మొత్తం 15120 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు.పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్,ఇంటర్ నెట్ సెంటర్స్,చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు,మూసి వేయాలని,పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని,పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు,ట్యాబ్,పెన్‌డ్రైవ్, బ్లూటూత్,ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు.పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని డీసీపీ పేర్కొన్నారు.

## చంద్రవెల్లి గ్రామం సోమేశ్వర స్వామి ఆలయంలో సహస్ర లింగార్చన

**బెల్లంపల్లి, నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్:**



మండలంలోని చంద్రవెల్లి లో శ్రీ అన్నపూర్ణ సమేత సోమేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భక్తులచే ఆలయంలో సహస్ర లింగార్చన, అన్న పూజ, 1008 పార్థివ లింగాలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది. వేద పండితులు గంగ కిషోర్ శర్మ, ఆలయ పూజారి ఆలయ పూజారి కొమ్మెర మహాదేవ శర్మ, వామన్ శర్మ లచే పూజా క్రతువు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

**సోన్,నవంబర్ 16,సూర్య మేజర్ న్యూస్**

మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం (మిషన్ శక్తి)ఆధ్వర్యంలో సోను మండలం సిద్దులకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాలికల సాధికారత గురించి,బాల్య వివాహాలు-బాల్యవివాహ నిర్మూలన చట్టం,లింగ వివక్షత - సమానత్వం,గుడ్ టచ్-బ్యాడ్ టచ్,ఫోక్స్ చట్టాలు,సఖి సర్వీసెస్,చైల్డ్ సర్వీసెస్,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098,ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్స్, సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి,ఉపాధ్యాయులు,మిషన్ శక్తి కోఆర్డినేటర్ సవిత,జెండర్ స్పెషలిస్టులు మౌనిక,విద్యార్థులు పాల్గొన్నారు.




అభివృద్ధి పనులకు

## శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

**మంచిర్యాల టౌన్, నవంబర్ 16,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల పట్టణం లోని గోదావరి రోడ్‌లో గల మెడికల్ కాలేజ్ ప్రాంగణంలో 23.75 కోట్ల వ్యయంతో క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణంకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



శంఖుస్థాపన చేశారు.శనివారం వైద్య అధికారులు, ప్రజాప్రతినిధులు తో కలిసి శంఖుస్థాపన చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మంచిర్యాల ప్రాంత ప్రజలకు ఉన్నతమైన వైద్యం అందించడానికి క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మిస్తున్నట్లు తెలిపారు.50 పడకల పడకల సామర్థ్యం గల ఆసుపత్రిలో ఎమర్జెన్సీ కేసులకు పరీక్షలు చేస్తారన్నారు.మంచిర్యాల ను మెడికల్ హబ్ గా మారుస్తానన్న హామీని ఖచ్చితత్వం గా అమలు చేసి పనులు ఈనెల 21వ తేదీన ప్రారంభమవుతాయని తెలిపారు. రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరవుతారని చెప్పారు. రెండున్నరేళ్ళల్లో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేస్తానని ప్రకటించి విపక్షాల విమర్శలకు తాళం వేస్తానని ప్రేమ్ సాగర్ రావు చెప్పారు. పట్టణంలో సాయికుంటలో 40.కోట్లతో నర్సింగ్ కాలేజ్ నిర్మాణం పనులను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. మంచిర్యాల మెడికల్ కాలేజ్‌కు అనుబంధంగా నర్సింగ్ కాలేజ్ నిరమించనున్నారు.ప్రస్తుతం మార్కెట్ యార్డులో మెడికల్ కాలేజ్ పక్కన నర్సింగ్ కాలేజ్ నిర్వహిస్తున్నారు.సొంత భవనం నిర్మాణంలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.మంచిర్యాల సాయికుంటలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఆశ్రమంను సందర్శించి,విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల కోరిక మేరకు యాభై వేల విలువ గల వస్తువులు,ప్లేట్స్,గ్లాసులు,గిన్నెలు కొనుగోలు చేసి విరాళంగా అందజేశారు.

మోడీ పాలనలో

# దేశం అగ్రగామిగా నిలిచింది

**-ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**భైంసా,నవంబర్ 16,సూర్య మేజర్ న్యూస్**


భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు.అలాగే తనకు తెలంగాణ ప్రాంతం,మరాఠా ప్రజలు ఎంతో ఇష్టమని అయితే తాను ఓట్లు అడిగేందుకు రాలేదని,శివాజీ పుట్టిన నెలకు వచ్చానని చెప్పారు.నిర్మల్ జిల్లా కుబీర్ మండలం సరిహద్దు మహారాష్ట్రలోని భోకర్ తాలుకా పాలజ్ గ్రామంలో బీజేపీ ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో పవన్ ప్రసంగించారు.ముందుగా గ్రామంలోని ప్రసిద్ధ కర్రగణపతిని దర్శించుకున్నారు.అనంతరం గణ నాథునికి మహా హారతి ఇచ్చారు.అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ ప్రసంగించారు. తెలంగాణ అంటే తనకు ఎంతో ఇష్టమని అంటూ.. బండి ఎనక బండి కట్టి.. పదహారు బండ్లు కట్టి అనే పాట పాడుతూ తెలంగాణ,మహారాష్ట్ర వాసులను ఉత్తేజ పరిచారు.పవన్ కళ్యాణ్ ను చూడడానికి తెలంగాణ నుండే కాకుండా మహారాష్ట్ర నుండి భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు.



## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం

**మందమర్రి, నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్.**

సీఎం సహాయ నిధి పేదల పాలిట వరమని, సహాయ నిధి పథకం వల్ల ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ఎంతో ఆర్థిక మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని చెన్నూరు ఎమ్మెల్యే



వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ఆయన నివాసంలో మందమర్రి పట్టణ లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఉపేందర్ గౌడ్ అందజేశారు. అలాగే మండలంలోని రూలర్ గ్రామ పంచాయతీల లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కదారి జీవన్ కుమార్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేదలకు వైద్య సహాయం అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, టిపిసిసి జనరల్ సెక్రెటరీ రఘునాథరెడ్డి, మండల అధ్యక్షుడు నీలయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్, నాయకులు మంకు రమేష్, బూడిద శంకర్, మహంత్ అర్జున్ కుమార్, బుర్ర ఆంజనేయులు గౌడ్, రాయభారపు కిరణ్, ఆంజనేయులు, నంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ ఆర్కే పి పట్టణ అధ్యక్షునిగా ముటికే రవి యాదవ్

**రామకృష్ణాపూర్, నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ ఐఎన్టియుసి అధ్యక్షునిగా మల్లికార్జున నగర్ కు చెందిన ముట్టికే రవి యాదవ్ను నియమించినట్లు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ ఉత్తర్వులు జారీ చేశారు, ఈ మేరకు నియమాక పత్రాన్ని రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి బి.జనక్ ప్రసాద్ చేతుల మీదుగా ముట్టికే రవి యాదవ్ శుక్రవారం సాయంత్రం అందుకున్నారు, రామకృష్ణాపూర్ పట్టణంలో ఐఎన్టీయూసీ బలోపేతానికి కృషి చేయాలని జన ప్రసాద్, రాంశెట్టి నరేందర్ లు రవి యాదవ్ కు తెలియజేశారు, ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షునిగా నాపై నమ్మకంతో నన్ను నియమించినందుకు పెద్దపెల్లి ఎంపీ వంశీ కి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామికి, రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రామ్ సెట్ నరేందర్, పిసిసి ప్రధాన



కార్యదర్శి రఘునాథ రెడ్డి, రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, ఐఎన్టీయూసీ సీనియర్ నాయకుడు తేజ వత్తు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ, ఐఎన్టీయూసీ రామకృష్ణపూర్ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పట్టణంలో అసంఘటిత రంగ కార్మికుల హక్కులపై వారి సమస్యలపై పోరాడుతూ అందరిని సంఘటితం చేసి కనీస వేతనాల కోసం, వారికి ఈ ఎస్ ఐ సదుపాయం కోసం, ఉద్యోగ భద్రత కోసం తన వంతు పోరాటం చేస్తానని తద్వారా ఐఎన్టీయూసీ బలోపేతానికి కృషి చేస్తానని ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడు ముటికే రవి యాదవ్ తెలిపారు.

### మహిళలు శిక్షణను ఉపయోగించుకొని

# స్వయం ఉపాధి పొందాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**బెల్లంపల్లి, నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్:**

మహిళలు కుట్టు శిక్షణలో నైపుణ్యం సాధించి స్వయం ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ కుమార దీపక్ అన్నారు. శనివారం రోజున



జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్ గ్రామంలో జిల్లా వయోజన విద్య శాఖ, లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి స్త్రీ శక్తి లైన్స్ క్లబ్ ఆఫ్ దేవాపూర్ ఓరియంట్ గోల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టుశిక్షణ, అక్షరాభ్యాస కేంద్రాలను బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్, ఓరియంట్ గోల్డ్ సిమెంట్ కంపెనీ జీఎం కులకర్ణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాస్యత-కుట్టు శిక్షణ కేంద్రం ద్వారా మహిళలు తాము కుటుంబ శిక్షణలో తర్ఫీదు పొందుతూ నిరక్షరాస్యులైన వయోజనులకు చదువు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. కుట్టు శిక్షణ నైపుణ్యం పొందిన మహిళలకు స్వయం ఉపాధి పొందే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. అక్షరాభ్యాస కేంద్రాల ద్వారా నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా ఈ చిత్రంలో రాష్ట్రంలోనే కాసిపేట మండలం ముందంజలో ఉండడం అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలోని



నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. శిక్షణ పొందుతూ వయోజనులకు చదువు నేర్పించే మహిళలకు ప్రభుత్వం నుండి ప్రోత్సాహకం అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వందరోజుల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న వారికి ధృవపత్రాలు అందజేశారు. కల్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కొంతమంది వయోజనులతో అక్షరాలు దిద్దించారు. అంతకుముందు కుట్టు శిక్షణా కేంద్రంలో మహిళలకు తర్ఫీదునిచ్చే కుట్టు మిషన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాసిపేట మండల తహసిల్దార్ భోజన్న, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు కంటి చూపునందించడమే ధ్యేయం


### - మెగా కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లిలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ కూతురు గడ్డం వర్ష ఆధ్వర్యంలో ఉచిత మేఘా కంటి వైద్యశిబిరాన్ని బెల్లంపల్లి ప్రభుత్వ



ఏరియా ఆస్పత్రి ఆవరణలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజలకు తన కూతురు గడ్డం వర్ష పెద్దమనస్సుతో ఆలోచించి ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. నియోజకవర్గంలో కంటి చూపు కోల్పోయిన ప్రజలకు కంటి చూపును అందించాలనే దృక్పథంతో ఈ కంటి వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు, వైద్య పరీక్షల్లో నిర్ధారించ బడిన వారికి హైదారాబాద్ కు చెందిన కంటి వైద్య నిపుణులు కంటి ఆపరేషన్లు చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ వైద్య శిభిరం రెండు రోజుల పాటు జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ మెగా కంటి వైద్య శిబిరానికి 650 మంది హాజరు, ఒక రోజు 350 మందికి కంటి వైద్య పరీక్షలు. 150 మందికి కంటి ఆపరేషన్లు అద్దాల పంపిణీ,



మిగిలిన వారికి నేడు కంటి వైద్య పరీక్షలు ఎంపికైన వారికి ఆపరేషన్లు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి గడ్డం రమ, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్, జిల్లా అటవీ శాఖ అధికారి శివ్ ఆశిష్ సింగ్, ఆర్డీఓ పి.హరికృష్ణ, ఏసీపీ ఏ.రవికుమార్, తహసీల్ దార్ జ్యోస్న,వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, టీ పీ సీ సీ సభ్యుడు చిలుముల శంకర్, నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు మల్లేష్, పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులు లేని

### నిరుపేద యువతి పెళ్లికి సహాయం అందజేత

**జన్నారం, నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని నిరుపేద యువతి పెళ్లికి పలువురు ముందుకు వచ్చి ఆర్థిక సహాయంతో పాటు పలు వస్తువులు అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. కీ. శే. మేకల లక్ష్మీ - రమేష్ ల ద్వితీయ కూతురు



మేకల శ్రీవాణి పెళ్లి ఈనెల 17న జరగనుంది. తల్లిదండ్రులు లేకపోవడంతో బంధువులు ముందుకు వచ్చి పెళ్లి చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. ఇన్ని రోజుల నుంచి గత కొన్ని రోజుల నుంచి మానవతామూర్తులు శ్రీవాణి ఇంటికి వెళ్లి సహాయాన్ని అందిస్తున్నారు. 1998 - 99 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు 15 వేల రూపాయలు నగదు అందించారు. అదేవిధంగా శనివారం జన్నారం ప్రెస్ క్లబ్ సభ్యులు 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. పునకల్ పంచాయతీలోని శ్రీ రామ్ నగర్ కాలనీకి చెందిన పిల్లి సుజాత మల్లయ్య దంపతులు 3000 విలువ చేసే వస్తువులను కొనుగోలు చేసి పెళ్లికూతురు శ్రీవాణికి అందజేశారు. ఎస్సీటీ రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత సైతం ఐదువేల రూపాయల నగదును అందజేశారు. ఈ తరహాలో అనేకమంది ముందుకు వచ్చి వివిధ రకాలుగా సహాయాన్ని అందించి శ్రీవాణిని ఆశీర్వదించారు. అందజేసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చిలువేరి నర్సయ్య, గాజుల లింగన్న, కోశాధికారి శీల చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శి జాడి వెంకటేష్, సంయుక్త కార్యదర్శి గుండ పవన్, గోనె సత్యం, సలహాదారులు పూదరి సత్యనారాయణ, కలమడుగు గ్రామానికి చెందిన యాదగిరి స్వదేష్ రావు, బండ దేవేందర్, తదితరులు ఉన్నారు.

### పారా మెడికల్ కోర్సులలో అడ్మిషన్లు- ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో పారా మెడికల్ కోర్సులలో అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో పారా మెడికల్ కోర్సులైన డి.ఎం.ఎల్.టి.లో 30 సీట్లు, డి.ఎం.సి.జి.లో 30 సీట్లు ఉన్నాయని,ఇంటర్మీడియట్‌లో బి.పి.సి. పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని, ఎం.పి.సి.గ్రూపుల వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 20వ తేదీలోగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని,25న ఎంపిక ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని,డిసెంబర్2వతేదీ నుండి తరగతులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.అభ్యర్థులు 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ధ్రువపత్రాలు, బోనఫైడ్స్, కుల ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డు, ఫోటో దరఖాస్తు ఫారంతో దరఖాస్తు చేసుకోవాలని, 100 రూపాయల రుసుము చెల్లించాలని తెలిపారు. దరఖాస్తు ఫారం ను ఆన్‌లైన్‌లో https://tgpmb.telangana.gov.in పొందవచ్చని,ఆసక్తి,అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు..

### - ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీపక్ కుమార్.

**బెల్లంపల్లి, నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్:**

బాసర ట్రిపుల్ ఐటీలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని స్వాతి కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని, విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని అడిగిన విద్యార్థి నాయకులపై దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్థానిక బాసర ట్రిపుల్ ఐటీ ముట్టడి కి వెళ్తున్నారు అనే సమాచారంతో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీపక్ కుమార్‌ని అదుపులోకి తీసుకున్న బెల్లంపల్లి 1 టౌన్ పోలీసులు.ఆయన మాట్లాడుతూ మరణించిన విద్యార్థి స్వతికి వెంటనే న్యాయం చేయాలని , న్యాయం చేయాలని అడిగిన విద్యార్థి నాయకులపై దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు , విద్యార్థి సంఘాల నాయకుల అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని తెలిపారు.

## మాలల సింహ గర్జన సభకు రావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించిన మాల మహానాడు నాయకులు

బెల్లంపల్లి, నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్:

బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి డిసెంబర్ 1న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరగబోయే మాలల సింహగర్జన సభకు రావాలని మంచిర్యాల జిల్లా మాల మహానాడు నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తొగరి సుధాకర్, జూపాక సుధీర్, కూన రవికుమార్, కుంభాల రాజేష్, గజెల్లి లక్ష్మణ్, లేగల శ్రీనివాస్, పొట్ట మధుకర్, పులిగిరి కనకరాజు, ఎర్రోళ్ల నరేష్, రాజు, సోత్కు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ 3 పరీక్ష కొరకు
# అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ఈ నెల 17, 18 తేదీలలో జరగనున్న గ్రూప్ 3 పరీక్ష కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల




ఫాతిమా కాన్వెంట్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి సందర్శించి పరీక్షా కేంద్రంలో గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్ష కొరకు జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పాఠశాలలో 2 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష గదులలో ఫర్నిచర్, ఫ్యాన్లు, వెలుతురు సరిగా ఉండేలా చూసుకోవాలని ముఖ్య పర్యవేక్షకులను ఆదేశించారు. సి. సి. కెమెరాలు పని చేసేలా పర్యవేక్షించాలని, కాగజ్ నగర్ పట్టణంలో 9 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు నిర్బంధాలను అరికట్టాలి
### - టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు
### అబ్దుల్ రహమాన్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

రోజురోజుకు జర్నలిస్టులపై దాడులు నిర్బంధాలు పెరిగిపోతున్నాయని , జర్నలిస్టులపై దాడులు నిర్బంధనాలను అరికట్టేందుకు వెంటనే జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ డిమాండ్ చేశారు. జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా శనివారం టియుడబ్ల్యూజే కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకుండా పోతుందని వాపోయారు. జర్నలిస్టులకు 1955లో ఆనాటి పార్లమెంటు చేసిన చట్టం నేడు మరింత పటిష్టంగా తయారు చేయాల్సిన బదులు అందుకు విరుద్ధంగా చేయడం ఆందోళనకరంగా ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టు రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే సంఘ నాయకులు హరికృష్ణ , సురేష్ చారి , శ్రీధర్ , వారణాసి శ్రీనివాస్ , రాధాకృష్ణ చారి , మిలిన్ కుమార్ , తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ నిసార్,ఎండి అహ్మద్ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే (ఐజెయూ)జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ , జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, రిపోర్టర్ రాధాకృష్ణ చారిలకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జాకీర్ హుస్సేన్,సుధాకర్,పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నో బ్యాగ్ డే

**మందమర్రి, నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థులపై ఒత్తిడి కలగకుండా, బరువైన స్కూల్ బ్యాగుల భారాన్ని తగ్గించడంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, సృజనాత్మకను పెంపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన నో బ్యాగ్ డే పథకంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సోలార్ పవర్ ప్లాంట్ సందర్శించారు. ప్రతి నెలలో నాలుగో శనివారం నో బ్యాగ్ డే గా అమలు చేయాలని, స్కూల్ బ్యాగ్ పాలసీ




2020 ప్రకారం ఏడాదిలో పది రోజులు బ్యాగు లేకుండా విద్యార్థులు బడికి వచ్చేలా చూడాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా గైడ్ టీచర్ భీమ్ పుత్ర శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక సోలార్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పవర్ ప్లాంట్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్ రాజేష్ విద్యార్థులకు ప్రత్యామ్నాయ



ఇంధన వనరులైన సౌర విద్యుత్ ఉత్పత్తి విధానం, పర్యావరణ హితమైన విద్యుత్ ఉత్పత్తి చేసే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ భవిష్యత్తులో కాలుష్యం లేకుండా, తరుగులేని శక్తిగా సౌరశక్తి ఉపయోగంలోకి వస్తుందని, భవిష్యత్ పౌరులుగా ప్రకృతి వనరుల పట్ల అవగాహన పొందాల్సిన అవసరం ప్రతీ చిన్నారి బాధ్యతని తెలిపారు. గైడ్ టీచర్ భీమ్ పుత్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తరగతి నాలుగు గోడలే కాదు అని, ప్రకృతి నుండి అపారజ్ఞానం పొందవచ్చునని, అందుకోసమే ప్రత్యక్ష పద్ధతిలో పాఠ్యాంశాల ద్వారానే నిజమైన జ్ఞానాన్ని పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసాచారి ఉపాధ్యాయులు రవి, ఉమ, ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద యువతి
## వివాహానికి పుస్తే మట్టెలు వితరణ

**మందమర్రి నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్.**

పేదింటి ఆడపిల్ల పెళ్లికి టీం పంచముఖి భవాని సభ్యులు అండగా నిలిచి, యువతి వివాహానికి పుస్తే మట్టెలు వితరణ చేసి పెళ్లి పెద్దలయ్యారు. శనివారం పంచముఖి హనుమాన్ ఆలయ పూజారి కృష్ణకాంతచార్యులు, సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ ల చేతుల మీదుగా మట్టెలు, పుస్తెలు వధువుకు అందచేసి తమ పెద్ద మనస్సును చాటుకున్నారు. ఈ సందర్భంగా యువతీ వివాహానికి సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ లు ఆడపడచు కానుకగా 5000 రూపాయల ఆర్థిక సాయాన్ని తమవంతుగా అందచేసి వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పంచముఖి భవాని టీమ్ సభ్యులు ముష్కే రాకేష్ మాధవి, సతీశ్ మమత, జ్యోతి రాజ్ కుమార్, మర్రి రామకృష్ణ స్రవంతి, రాణి క్రాంతి దంపతులు, శ్యామ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధునికి అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

**మందమర్రి నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్.**

ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఓ వృద్ధుడికి అండగా నిలిచి అందరిచేత ప్రశంసలు అందుకుంటున్నారు. పట్టణంలోని పాలచెట్టు ప్రాంతానికి చెందిన నిరుపేద వృద్ధుడు తిరుపతి రెడ్డి కేకే5 గనికి వెళ్లే దారిలోని వారంతపు సంత ప్రాంతంలో గత నెల రోజులుగా వృద్ధుడు ఒంటరిగా చలికి వణుకుతూ ఒంటరిగా ఉంటున్నాడని, స్థానికులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థకు సమాచారం



ఇవ్వగా, స్పందించిన స్వచ్ఛంధ సంస్థ సభ్యులు బాధిత వృద్ధునికి అండగా నిలిచారు. సమాచారం తెలుసుకున్న ప్రజా సేవా సభ్యులు అక్కడికి చేరుకొని బాధిత వృద్ధుడికి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రం అధికారులతో మాట్లాడి శనివారం అనాధ ఆశ్రమానికి తరలించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమొద్దీన్ మాట్లాడుతూ పట్టణం, పరిసర ప్రాంతాలలో నిరుపేదలు, అభాగ్యులు కంటబడితే మా సొసైటీకి సమాచారం అందించాలని, వారికి తమ సంస్థ ద్వారా మా వంతుగా తగిన న్యాయం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్ పటేల్, సభ్యులు జావిద్ పాషా, దిలీప్, చందు తదితరులు పాల్గొన్నారు.

## సంవిధాన్ దివస్ పోస్టర్ల విడుదల

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌక్లో శనివారం సమతా భారత్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో సంవిధాన్ దివస్ పోస్టర్లను విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా పాల్గొన్న సమత భారత్ ఐక్య వేదిక, భారతీయ బౌద్ధ మహా సభ, సెంటర్ కమిటీ ఆసిఫాబాద్ నాయకులు మాట్లాడుతూ ఈనెల 24న లుంబిని దీక్ష భూమిలో భారత రాజ్యాంగ దివస్ (సంవిధాన్ దివస్) కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లాలోని 15 మండలాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ లకు చెందిన నాయకులు,వివిధ కుల సంఘాలకు సంబంధించిన నాయకులు జిల్లా కేంద్రంలో నిర్వహించి ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. రాజ్యాంగం పై అవగాహన కల్పించడానికి హైదరాబాద్లోని సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణ, అదేవిధంగా ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ అతిథులుగా పాల్గొనున్నారని తెలిపారు. జిల్లాలోని సామాన్య ప్రజలను నుండి ఉన్నత స్థాయి ప్రజల వరకు రాజ్యాంగంపై పూర్తి అవగాహన కల్పించనున్నట్లు సంఘాల నాయకులు పేర్కొన్నారు. పోస్టర్ల విడుదల కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన సమత భారతి సంస్థ ప్రతినిధులు సిరికల్చర్ రిటైర్డ్ అధికారి అన్న రావు జాడే, బేగంపేట్ ఏరోడ్రాం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆనంద్ రావు జాడే, డాక్టర్ టేమాజీ డోంగ్రే, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ సభ జిల్లా అధ్యక్షులు మహాప్రబ్ అశోక్ మహుల్కర్,ఉపాధ్యక్షులు వినేష్ ఉప్రే, కార్యదర్శి పెరుగు ఆత్మారాం, కాగజ్ నగర్ సమత భారత్ ఐక్యవేదిక నాయకులు సంతోష్ దేవ్గడే , ప్రవీణ్ దొంగడే ,సెంటర్ కమిటీ ఆసిఫాబాద్ నాయకులు రిటైర్డ్ ఎస్సై దుర్గం తుకారం, హౌటుజి దుర్గే, కృష్ణాజీ జాడే, చంద్రి పెంటు, వేంసేనా అధ్యక్షులు వినోద్, దుర్గం సుధాకర్ జాడి అశోక్, ప్రశాంత్ మసాదే తదితరులు పాల్గొన్నారు.

